


శనివారం | 13 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 4


## టీ న్యూస్ ప్రతినిధి పై కేసును ఖండించిన వద్దిరాజు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** ఖమ్మం జిల్లా టీ న్యూస్ బ్యూరో రిపోర్టర్ సాంబశివరావు పై పోలీసులు అక్రమంగా కేసు నమోదు చేయడాన్ని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఖండించారు. జిల్లాలో యూరియా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే.. యూరియా అందించలేని సర్కారు రైతులు, రైతు సంఘాల నాయకులు, జర్నలిస్టులపై కేసులు నమోదు చేస్తూ నిర్బంధాలు ప్రయోగించడంపై ఆయన తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్యంలో ఇలా ప్రశ్నించే వారిని కేసులు నిర్బంధాల పేరుతో భయపెట్టాలనుకోవడం దుర్మార్గమని ఆయన పేర్కొన్నారు. సాంబశివరావు పై పెట్టిన కేసును తక్షణం ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.




# లక్ష్యంతో చదవండి...
# ఉన్నత స్థితిలో ఉండండి

### ఎమ్మెల్యే రాగమయి

- చదువుకునే ప్రతి బిడ్డకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది ఎమ్మెల్యే రాగమయి
- ఆశా స్వచ్ఛంద సంస్థ ద్వారా1500 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**సత్తుపల్లి, సెప్టెంబర్12(ప్రజాజ్యోతి):** ప్రతి ఒక్కరు లక్ష్యంతో చదివి ఉన్నత స్థితిలో ఉండాలని, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని రాణి సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ లో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్, డిగ్రీకళాశాల విద్యార్థులు సుమారు 1500 మందితో ఇన్స్పైర్ ఇగ్నైట్ మోటివేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు చదువు,అమ్మ నాన్న జీవిత నడవడిక గురించి జరుగుతున్న పరిణామాలు తెలియజెప్పాలని, లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, మోటివేషన్ క్లాసులు ద్వారా మంచి, చక్కని మార్గం ,చెడు అలవాటులకు దూరంగా ఉండి, చదివే మార్గాన్ని చూపిస్తుందని అన్నారు. ఈ మోటివేషన్ క్లాసుల ద్వారా కుటుంబ కష్టాలు, తల్లిదండ్రుల గొప్పతనం, చదువు విలువ ఎంత గొప్పగా ఉంటుందో అనే వివరాలను స్వయంగా తెలిపారని ఆనందం వ్యక్తం చేశారు. రోజురోజుకీ జరుగుతున్న పరిణామాల దృష్ట్యా, విద్యార్థులు మంచిని గ్రహించి,చెడును వదిలేసి జీవితంలో స్థిరపడాలంటే మంచిగా చదవాలని సూచించారు. చదువుకునే ప్రతి బిడ్డకు

మిగతా 2 లో...



## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి శుక్రవారం తనిఖీ చేశారు.ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి, ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు.ఫైర్ అలారం పరిశీలించారు. అగ్నిమాపక యంత్రాలు కండీషన్ పర్యవేక్షణ చేయాలన్నారు. మొదటి అంతస్తులో స్లాబ్ ను పరిశీలించి, నీరు నిల్వకుండా వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. వర్షపు నీరు ఎక్కడ నిల్వ వుండొద్దని, పడ్డ నీరు వెంటనే వెళ్లిపోయేలా డ్రైయినేజి వ్యవస్థ ఉండాలన్నారు.తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేసి, మాట్లాడుతూ, సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎం.ఏ. రాజు, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి జి. విద్యాసాగర్, సి.పి.ఐ.(ఎం.) పార్టీ ప్రతినిధి ఎస్.నవీన్ రెడ్డి, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి ఎల్. సతీష్, టి.డి.పి. పార్టీ ప్రతినిధి పి. కృష్ణప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బిఎస్ పి పార్టీ ప్రతినిధి సిహెచ్.నాగేశ్వరరావు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్ళకు ఏర్పాట్లు

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి
- తేమ శాతం ప్రకారం పత్తి పంటకు మద్దతు ధర చెల్లింపు
- సిసిఐచే పత్తి కొనుగోళ్లపై అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగజేయకుండా నాణ్యమైన పత్తిని మద్దతు ధరపై కొనుగోలుకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో 2025-26 పత్తి సీజన్ లో సిసిఐ చే పత్తి కొనుగోలుపై అధికారులతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పత్తి రైతులకు పత్తి అమ్మకం లో

మిగతా 2 లో...

## సమయపాలన అనుకూలంగా భోజనం అందించాలి

- ఐ టి డి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక వాతావరణం మార్పు వలన మరియు వర్షాలు కురుస్తున్నందున గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినిలకు ఆరోగ్య పరిరక్షణతో పాటు మెనూ ప్రకారం సమయానుకూలంగా భోజనం అందించాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. శుక్రవారం నాడు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా రూరల్ లోని గొల్లగూడెం గ్రామంలో ఉన్న గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాలలోని పరిసరాలు మరియు వంటగది సామాన్లు నిలువ చేసే స్టోర్ రూమ్, డార్మెటరీ, డైనింగ్ హాల్ పరిశీలించి నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారము సమయానుకూలంగా ఆహార పదార్థాలు అందిస్తున్నది లేనిది విద్యార్థినీలను

మిగతా 2 లో...

## పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్ళకు ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి...)

ఇబ్బందులు లేకుండా, మద్దతు ధర కు కొనుగోలు చేయాలన్నారు. ఖమ్మం జిల్లాలో 2025-26 సీజన్ లో 2 లక్షల 25 వేల 613 ఎకరాల్లో పత్తి పంట వేశారన్నారు. ఇందులో 27 లక్షల 7 వేల 356 క్వింటాళ్ల పత్తి దిగుబడి అంచనా ఉందన్నారు. 5 సిసిఐ కేంద్రాలు, 9 జిన్నింగ్ మిల్లుల వద్ద కొనుగోలు కు ప్రతిపాదించినట్లు తెలిపారు.నిబంధనల మేరకు పత్తి కొనుగోళ్లు చేయాలన్నారు. రైతులు కనీస మద్దతు ధర పొందడానికి ఆధార్ తప్పనిసరి అని అదనపు కలెక్టర్ అన్నారు. కపాస్ కిసాన్ యాప్ లో రైతులు నమోదవ్వాలన్నారు.మద్దతు ధర,తేమ శాతం,కొనుగోళ్లపై విస్తృత ప్రచారం చేయాలని,వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కల్పించి, చైతన్యపరచాలని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, సజావుగా పత్తి కొనుగోళ్లు పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, సిపిఓ ఏ.శ్రీనివాస్, ఆర్టిఓ వెంకట రమణ, సిసిఐ జిల్లా ఇంచార్జ్ అవినాష్, ఎస్బి ఇన్స్పెక్టర్ రాజిరెడ్డి, విద్యుత్ శాఖ డిఇ రామారావు, మార్కెట్ కార్యదర్శులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన అనుకూలంగా భోజనం అందించాలి

(మొదటి పేజీ తరువాయి...)

అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలకు చదువుతోపాటు మంచి పౌష్టికరమైన ఆహారం అందించాలని, వర్షాకాలం నడుస్తున్నందున పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని రాత్రిపూట విద్యార్థినిలు ఎవరు బయటకు రాకూడదని,విషపూరితమైన క్రిమి కీటకాలు సంచరించవచ్చని అందుకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్ఎం కు ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్యరీత్యా ప్రత్యేక వైద్య పరీక్షలు చేయడానికి ఆశ్రమ పాఠశాలలో పనిచేసే ఏఎన్ఎం లకు సరఫరా చేసిన మెడికల్ కిట్లను పరిశీలించి విద్యార్థినిలు ఎవరైనా అస్వస్థతకు గురి అయితే వెంటనే వైద్య చికిత్సలు అందించాలని,ప్రతిరోజు విద్యార్థినిల యొక్క ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని ఏఎన్ఎం కి సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి డైలీ వేజ్ వర్కర్లు ఈరోజు నుంచి సమ్మెలో పాల్గొంటున్నందున విద్యార్థినిలకు సమయానుకూలంగా వంట చేసి పెట్టడానికి కొత్తవారిని తాత్కాలికంగా నియమించుకోవాలని, అలాగే 33 మంది విద్యార్థినిలు పాఠశాలకు గైర్హాజరైనందున వెంటనే వారి ఇండ్లకు వెళ్లి తల్లిదండ్రులను ఒప్పించి పాఠశాలకు వచ్చేలా చూడాలని అన్నారు. విద్యార్థినిల ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోని వారి చదువుకు భంగం కలగకుండా చూడాలని, వంట చేసే సిబ్బంది పరిశుభ్రతను పాటించాలని, వంట చేసిన తర్వాత విద్యార్థినిలకు సరఫరా చేసే ముందు హెచ్ఎం మరియు ఉపాధ్యాయులు తిన్న తర్వాతనే వారికి వడ్డించాలని అన్నారు. అనంతరం పదవ తరగతి పిల్లలకు బోధిస్తున్న పాఠ్యాంశాలను పరిశీలించి, ఏడవ తరగతి విద్యార్థినిలతో ఉద్దీపకం వర్క్ బుక్ టూ సంబంధించిన అంశాలను బోర్డుపై వ్రాయించి వాటి వివరణ అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామరావు, వార్డెన్ రామకుమారి తదితరులు పాల్గొన్నారు.అదనపు పౌర సంబంధాల అధికారి కార్యాలయము భద్రాచలం నుండి జారీ చేయడమైనది.

## రైతులకు అందుబాటులో ఎరువులు: పుల్లయ్య



**సత్తుపల్లి, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):** ఖమ్మం జిల్లా వ్యాప్తంగా రైతులకు కావలసిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని, సహకార సంఘాల ద్వారా ఎరువులను విక్రయిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి పుల్లయ్య అన్నారు. శుక్రవారం సత్తుపల్లి,కిష్టారం, తుంబూరు, గంగారం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో యూరియా పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కావలసిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని, నత్రజని అవసరం మేరకు వినియోగించాలని, కొంత మొత్తంలో నానో యూరియా, నాన్ డి ఏ పి లను పిచికారి చేయాలని సూచించారు. అనంతరం బేతుపల్లి, కిష్టారం, గ్రామాలలో వ్యవసాయ అధికారులతో కలిసి పంటలను పరిశీలించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాస్ రెడ్డి, సీఐ టి శ్రీహరి, వ్యవసాయ అధికారి వై శ్రీనివాసరావు, ఏ ఈ ఓ లు నరేష్ సాయి,వాసంతి, ఆశాజ్యోతి, సీఈఓ లు వినయ్ కుమార్, వెంకటరత్నం,వీరస్వామి తదితరులు ఉన్నారు.

# లక్ష్యంతో చదవండి ... ఉన్నత స్థితిలో ఉండండి

(మొదటి పేజీ తరువాయి...)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అండగా ఉన్నారని,విద్యార్థులకు ఎటువంటి లోటు రాకుండా యూనిఫామ్,బుక్స్ మధ్యాహ్న భోజనం,డైట్, మెస్ ఛార్జీలు అభివృద్ధి చేసి చూపించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు. ఆశా స్వచ్ఛంద సంస్థ విద్యార్థులకు అన్నివేళలా అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ క్లాసుల ద్వారా విద్యార్థులకు ఎంతో నేర్చుకోవచ్చని, ఇలాంటి కార్యక్రమానికి ఎంతమంది విద్యార్థులు స్పందించారని తెలిపారు. సత్తుపల్లి చరిత్రలోనే 1500 మంది విద్యార్థులు ఒకేచోట ఏర్పడటం ఎంతో గర్వకారణం అని, వారి భవిష్యత్తు స్థిరపడేంత వరకు చదువుకుంటే, సమాజానికి తల్లిదండ్రులకి ఎంత మంచి పేరు వస్తుందని అన్నారు. విద్యార్థులందరికీ ఆశా స్వచ్ఛంద సంస్థ తరఫున నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు, మున్సిపల్ కమిషనర్ నరసింహ,అన్ని కళాశాల ప్రిన్సిపల్ లు, వ్యవసాయం మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, కమల్ పాషా, చల్లగుళ్ల కృష్ణయ్య, తోట సుజలా రాణి, మానుకోట ప్రసాద్, మట్టా చెన్నారావు, యూనిస్, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, మోటివేషన్ క్లాస్ టీమ్స్ సుధాకర్, రంజిత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ అడిషనల్ ఇన్స్పెక్టర్ గా అప్పలనాయుడు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక రిజర్వు ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు ట్రాఫిక్ అదనపు ఇన్స్పెక్టర్ గా భాద్యతలు స్వీకరించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో భాద్యతలు చెప్పటారు. అనంతరం అడిషనల్ డీసీపీ లా & అర్డర్ ప్రసాద్ రావు ని మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛం అజందజేశారు.ట్రాఫిక్ లో పనిచేసిన రిజర్వ్ ఇన్స్పెక్టర్ సాంబాశివరావు ను పోలీస్ హెడ్ క్వాటర్స్ లో తిరిగి రిపోర్ట్ చేయవలసిందిగా ఆదేశించారు.

## రెవెన్యూ, వార్డ్ ఆఫీసర్లల సమావేశం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** శుక్రవారం ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో ( RO)రెవెన్యూ ఆఫీసర్ , వార్డ్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సంబంధిత విధులపై సవివరంగా సూచనలు అందించారు.వార్డ్ ఆఫీసర్లు తమ డివిజన్లలో చేపట్టవలసిన కర్తవ్యాలు,రెవెన్యూలో వారి పాత్ర, అండర్ అసెస్మెంట్ మరియు సెల్ఫ్ అసెస్మెంట్ ప్రక్రియలపై పూర్తి అవగాహన కల్పించారు. అలాగే ప్రాపర్టీ టాక్స్, వాటర్ టాక్స్ వసూళ్లు సమయానికి జరగడానికి అనుసరించవలసిన చర్యలను వివరించారు.రెవెన్యూ వసూళ్లలో ప్రతి ఒక్కరు కట్టుదిట్టంగా వ్యవహరించి, పన్నుల వసూళ్ల శాతాన్ని పెంచే దిశగా కృషి చేయాలని ఈ సమావేశంలో సూచించారు.

## శనివారం నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్
- జిల్లా కోర్టు న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** శనివారం జిల్లా కోర్ట్ లోని న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి,న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాజీ మార్గమే రాజ మార్గమని,రాజీ పడదగ్గ కేసులలో రాజీపడి సత్వర న్యాయం పొందాలని, లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకొని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని ఆ ప్రకటనలో న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పేర్కొన్నారు.

## కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ



**సత్తుపల్లి సెప్టెంబర్12(ప్రజా జ్యోతి )** స్థానిక సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి ప్రధమ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం సందర్భంగా సీతారాం ఏచూరి చిత్రపటానికి శీలం సత్యనారాయణ రెడ్డి పూలమాలవేసి,ఘన నివాళులర్పించారు. అనంతరంసభలో రావుల రాజబాబు అధ్యక్షతన జరిగిన సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండు రంగారావు లు మాట్లాడుతూ భారతదేశ రాజకీయాల్లో సీతారాం ఏచూరి కీలక పాత్ర పోషించారని అన్నారు. విద్యార్థి దశ నుండి అంచెలంచెలుగా ఎదిగారని చెప్పారు. నిరంతరం శ్రామిక జీవుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. భారతదేశంలో ఉన్న రాజకీయాలు పెను మార్పులకు గురవుతున్నాయని, కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్డిఎ ప్రభుత్వం చట్టాలను తన ఇష్టం వచ్చినట్టు మార్చుతూ ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ రంగంలో ఉన్న సంస్థలన్నిటిని ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలకు అమ్మటానికి పావులు కదుపుతోందని, ఈ చర్యలను ప్రజలంతా ఐక్య పోరాటాలతో అడ్డుకోవాలని ప్రజా వ్యతిరేక విధానాలను బలవంతంగా అమలు చేస్తే ఏమవుతుందో మన చుట్టుపక్కలున్న శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ దేశాల పరిస్థితిలను ప్రధాని మోడీ పరిశీలించాలన్నారు. ప్రజలను తిప్పలు పెట్టే ప్రభుత్వాలు మనుగడ సాగించలేవన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి పార్లమెంట్లో గొంతెత్తి నినదించడమే కాకుండా, తన వాదనా పటిమతో ప్రత్యర్థి నాయకుల మెప్పును పొందిన గొప్ప దార్శనికు డు సీతారాం ఏచూరి ప్రపంచంలో అన్ని పార్టీలు గుర్తించిన మార్క్సిస్టు మేధావి ఏచూరి అని అన్నారు. అన్ని పార్టీల నాయకులు సైతం అభిమానించే వ్యక్తిత్వం ఆయన సొంతమన్నారు. అటవీ హక్కుల చట్టం, ఉపాధి హామీ చట్టం రావడంలో ప్రముఖపాత్ర వహించారని చెప్పారు. అభ్యుదయ భావాలు, విప్లవ పోరాటాల కలబోత ఏచూరి అని కొనియాడారు. బిజెపి అనుసరిస్తున్న వైఖరులను ధైర్యంగా ఎదుర్కొని ఇండియా బ్లాక్ ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర పోషించారన్నారు. మతోన్మాద బిజెపితో దేశానికి ప్రమాదం ఎలా పొంచి ఉందో అందరికీ తెలియజేశారన్నారు. ఏచూరి స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వర రావు, చావా రమేష్, మోరంపూడి వెంకట్రావు ఓలేటి శ్రీహరి, గుదే రాము, వలి,భాస్కర్, జిలాని, రామకృష్ణ వెంకన్న, మహిళా సంఘం నాయకులు చెరుకు రత్నకుమారి ,పుష్ప వల్లి, రత్నం, నాగమణి మరియు తదితరులు పాల్గొన్నారు.

# సాయిరాం ఆసుపత్రిపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం ఖండిస్తున్నాం

- రోగుల ఆరోగ్య శ్రేయస్సు మా ఆసుపత్రి ప్రధాన కర్తవ్యం
- నాటు పసర వైద్యం, మూఢనమ్మకాలు నమ్మ కండి
- డాక్టర్ జంగాల సునీల్ కుమార్
- జంగాల రాజేశ్వర్ రావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్ ద్వారా గత 8 సంవత్సరాలుగా హెపటైటిస్-బి టీకా ఉచితంగా అందరికీ సేవలు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సాయిరాం ఆసుపత్రి అధినేత డాక్టర్ జంగాల సునీల్ కుమార్ మాట్లాడుతూ మా ఆసుపత్రి గురించి సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న తప్పును ఖండిస్తున్నామని తెలిపారు. ఇటీవల మా ఆసుపత్రిలో చికిత్స పొందిన 13 ఏళ్ల బాలుడు కాలేయం క్షీణత (సిరోసిస్) వ్యాధి సమస్యలతో ప్రాణాపాయస్థితిలో ఉండి మా ఆసుపత్రికి తీసుకురాగా, గ్యారంటీ లేదు, గవర్నమెంట్ ఆసుపత్రిలో చేరవమని చెప్పాము, మీ ప్రయత్నం మీరు చెయ్యండి. మీ హాస్పిటల్ లో చేర్చుకొమ్మని ప్రాధేయ పడితే వైద్యం చేయడానికి అంగీకరించాను.ఆ బాలుడు ముందుగా పసర నాటువైద్య మందులు వాడినట్లు, అనంతరం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో కాలేయ పరీక్షలు బయాప్సీ చేయించుకున్నట్లు తెలిపారు. అక్కడ ఆయనకు కాలేయ మార్పిడి చేయాలని సూచించారని, ఆ తర్వాత మళ్లీ పసర నాటువైద్యం వాడటంతో మూత్రపిండాల వైఫల్యం, కాలేయం పనితీరు దెబ్బతిని మెదడుకు ప్రభావం చూపే వ్యాధి ఎన్సెఫలోపతి సమస్యలు తలెత్తాయని వివరించారు.తీవ్రప్రాణాపాయస్థితిలో ఉన్న ఆ బాలుడిని నాలుగు రోజులు ఆలయంలో ఉంచారు,తర్వాతే మా సాయిరాం ఆసుపత్రికి తీసుకువచ్చారని,ఆయన పరిస్థితి అప్పటికే అత్యంత విషమంగా ఆరోగ్యం ఉందని తెలిపారు. రోగి పరిస్థితి గురించి ఆయన బంధువులకు స్పష్టంగా వివరించి,పేషెంట్ బంధువులు, తల్లిదండ్రుల అంగీకారంతోనే చికిత్స అందించామని అన్నారు.వైద్యం అందించే సమయంలో రోగి బంధువులను కూడా నేరుగా చికిత్స విభాగంలోకి అనుమతించి, రోగి పరిస్థితిని ఎప్పటికప్పుడు వివరించామని,రోగి చేతులు కాళ్లు కదుపుతున్న దృశ్యాలను వీడియోలను మీడియాకు చూపించారు.ఈ విషయంపై సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న తప్పుడు ప్రచారం కారణంగా ప్రజల్లో అనవసరమైన అపోహలు కలుగుతున్నాయని, మా ఆసుపత్రి ఎల్లప్పుడూ ప్రభుత్వ మార్గదర్శకాలు, వైద్య నిబంధనలు పాటిస్తూ పారదర్శకంగా,నమ్మకమైన వైద్య సేవలు అందిస్తోందని డాక్టర్ జంగాల సునీల్ కుమార్ స్పష్టం చేశారు.ఈ మీడియా సమావేశంలో డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్,డాక్టర్ బోల్లికొండ శ్రీనివాసరావు , డాక్టర్ జంగాల స్వాతి. డాక్టర్ సురేందర్ రెడ్డి డాక్టర్ నారాయణ, డాక్టర్ రవి,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ, వార్డ్ ఆఫీసర్లల సమావేశం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** శుక్రవారం ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో ( RO)రెవెన్యూ ఆఫీసర్ , వార్డ్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సంబంధిత విధులపై సవివరంగా సూచనలు అందించారు.వార్డ్ ఆఫీసర్లు తమ డివిజన్లలో చేపట్టవలసిన కర్తవ్యాలు,రెవెన్యూలో వారి పాత్ర, అండర్ అసెస్మెంట్ మరియు సెల్ఫ్ అసెస్మెంట్ ప్రక్రియలపై పూర్తి అవగాహన కల్పించారు. అలాగే ప్రాపర్టీ టాక్స్, వాటర్ టాక్స్ వసూళ్లు సమయానికి జరగడానికి అనుసరించవలసిన చర్యలను వివరించారు.రెవెన్యూ వసూళ్లలో ప్రతి ఒక్కరు కట్టుదిట్టంగా వ్యవహరించి, పన్నుల వసూళ్ల శాతాన్ని పెంచే దిశగా కృషి చేయాలని ఈ సమావేశంలో సూచించారు.

# సీతారాం ఏచూరికి నివాళులర్పించిన నాయకులు



**నేలకొండపల్లి. సెప్టెంబర్. 12. ( ప్రజా జ్యోతి ):** నేలకొండపల్లి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతన్మాద విధానాలను సిపిఐ (ఎం) సీనియర్ నాయకులు మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమరజీవి సీతారాం ఏచూరి కి ఇచ్చే ఘనమైన నివాళి అని సిపిఐ( ఎం ) సీనియర్ నాయకులు ఏటుకూరి రామారావు జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరావు అన్నారు. శుక్రవారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనములో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ గత పదేళ్ల కాలములో కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న మాతన్మదా విధానాలకు అడ్డుకట్ట వేయటములో సీతారాం ఏచూరి విశిష్టమైన కృషి చేశారన్నారు.బిజెపి మతన్మదాని ఎదుర్కొనేలా భారత రాజ్యాంగ ప్రజాస్వామ్య వ్యవస్థలను పట్టిష్యం చేసేందుకు ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు రచ్చ నరసింహారావు పగిడి కత్తుల నాగేశ్వరావు మండల నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు మారుతి కొండలరావు మందడపు మురళి కృష్ణ దండ సూర్యనారాయణ డేగల వెంకటేశ్వరరావు ఇట్టూరి అశోక్ ఎర్రదేశి నరసింహారావు గుగులోత్ వీర నాయక్ ఎల్లమంది లెనిన్ ఏలూరి రామారావు నున్న మధుసూదన్ రావు వాసంశెట్టి నరసయ్య గడిపూడి వెంకటేశ్వర్లు పచ్చిపాల వెంకటేశ్వర్లు నాగేశ్వరావు సామల మల్లికార్జున రావు పాల్గొన్నారు.

# తపాలా శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- వేల్పుల భారతమ్మకు ప్రమాద బీమా చెక్కు అందించిన
- పోస్టల్ శాఖ సూపర్ ఇన్ టెండెంట్ ఎస్ వీరభద్ర స్వామి.



**తిరుమలాయపాలెం సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి :** తపాల శాఖ ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ శాఖ సూపర్ ఇన్ టెండెంట్ ఎస్ వీరభద్ర స్వామి అన్నారు. శుక్రవారం తిరుమలాయపాలెం మండలం తిప్పారెడ్డిగూడెం గ్రామంలో పోస్టల్ శాఖ ద్వారా అందిస్తున్న సేవలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ శాఖలో ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసుకుంటే నార్మల్ గా యాక్సిడెంట్ కు కొన్ని పద్ధతుల ద్వారా కొంత అమౌంట్ పూర్తిగా డెత్ అయితే పూర్తి ఇన్సూరెన్స్ ఇచ్చే విధానాన్ని అతి తక్కువ ప్రీమియంతో ఇందులో పోస్టల్ శాఖలో ఏర్పాటు చేశారు తిప్పారెడ్డి గూడెం గ్రామానికి చెందిన వేల్పుల భద్రమ్మ పోస్ట్ ఆఫీస్ లో ఇన్సూరెన్స్ ప్రీమియం చేయగా తనకు పూర్తిగా 1,8,000 ప్రీమియంను ఈరోజు చెక్కు అందించడం జరిగింది ఇదేవిధంగా పోస్టల్ శాఖలో వివిధ రకాల పాలసీలను ప్రవేశపెట్టింది ఐపీఎల్, ఐపీఈఎల్ , సుకన్య సమృద్ధి యోజన, పోస్ట్ ఆఫీస్ సేవల ప్రయోజనాలను ఆయన ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామానికి చెందిన వేల్పుల భారతమ్మకి, మరికొంత మంది పోస్టల్ పాలసీ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేల్పుల వీరన్న, పోస్టల్ శాఖ ఇన్స్పెక్టర్ కాళీ మహేశ్వరి, ఖమ్మం పోస్టల్ శాఖ మేనేజర్ రాజేష్, బిపిఎం లు వెంకయ్య , పాండు, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన రెవిన్యూ ఇన్స్పెక్టర్ గా వహీదా సుల్తానా బాధ్యతలు స్వీకరణ



**బోనకల్, సెప్టెంబర్ 012, (ప్రజాజ్యోతి ):** మండల తహసీల్దార్ కార్యాలయం లో నూతన రెవిన్యూ ఇన్స్పెక్టర్–1గా షేక్ వహీదా సుల్తానా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.షేక్ వహీదా సుల్తానా ప్రస్తుతం ముదిగొండ మండలంలో త హసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తూ డిప్యూటేషన్ పై బోనకల్ మండల రెవిన్యు ఇన్స్పెక్టర్ గా బదిలీపై వచ్చారు. వహీదా సుల్తానా మాట్లాడుతూ మండల ప్రజలకూ నిత్యం అందుబాటులో ఉంటూ రెవిన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు.

# రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ లో రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ ను అదనపు కలెక్టర్ సందర్శించి సౌకర్యాలను పరిశీలించారు. నూతన యార్డు నిర్మాణం పూర్తి అయిన సందర్భంలో కార్యాలయ భవనము, మార్కెట్ యార్డు నిర్మాణాలు పరిశీలించి క్రయ, విక్రయాలకు చేసిన ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఇంకనూ అవసరం ఉన్న వసతులను త్వరగా ఏర్పాటు చేసుకొని మార్కెట్ ను వినియోగదారులకు అందుబాటులోకి తేవాలని అదనపు కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ.అలీమ్, కార్యదర్శి పి.వీరాంజనేయులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గిరిజన హాస్టల్ లో పనిచేస్తున్న కార్మికులు హాస్టల్ ఎదుట ఆందోళన



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక ఎన్నెస్పీ క్యాంపులో ఉన్న ఎస్టి హాస్టల్ ఎదుట గిరిజన హాస్టల్ లో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు లేక కుటుంబలు వీధిన పడాల్సి వస్తుంది. అందుకుగాను శుక్రవారం ఆందోళన చేయాల్సి వచ్చిందని అన్నారు. మా ఆందోళన కు మద్దతుగా ఐఎఫ్టియు, సిఐటియు ఏఐటీయూసీ యూనియన్లు సంఘీభావం తెలిపారు. హాస్టల్ కార్మికులకు రావాల్సిన 8 నెలల వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.తమకు కనీస వేతనాల కింద 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం హాస్టల్ లలో పని చేసే కార్మికులకు ప్రభుత్వం జీతాలు పెంచాల్సింది పోయి తగ్గించడేంటని ప్రశ్నించారు. తమ డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించేవరకు ఆందోళనను విరమించము అన్నారు.

# నేడు నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్
- జిల్లా కోర్టు న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** శనివారం జిల్లా కోర్ట్ లోని న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి,న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీ మార్గమే రాజ మార్గమని,రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి సత్వర న్యాయం పొందాలని, లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకొని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని ఆ ప్రకటనలో న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పేర్కొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ అవాస్తవ ప్రచారం

- బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 12, ప్రజా జ్యోతి :** బీసీ రిజర్వేషన్ల బిల్లుపై కాం గ్రెస్ ప్రభుత్వం అవాస్తవ ప్రచారం చేస్తుందని, కాంగ్రెస్ కల్లబొల్లి మాటలతో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాలయాపన చేస్తోంది అని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వీరన్న మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర బీసీ రిజర్వేషన్ల బిల్లు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉందని, దీనిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని వారు స్పష్టం చేశారు. గత కొద్ది రోజులుగా "42% బీసీ రిజర్వేషన్లకు గ్రీన్ సిగ్నల్ లభించింది, 50% రిజర్వేషన్ల క్యాప్ ఎత్తివేయబడింది" అనే పుకార్లను కాంగ్రెస్ వ్యాప్తి చేస్తోందని, వాటిని రాజ్‌భవన్ అధికారులు ఖండించారు. ఈ నేపథ్యంలో టీఆర్ఎస్ పార్టీ తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న తీవ్రంగా స్పందిస్తూ.. ప్రజలను తప్పుదారి పట్టించే పనిలో కాంగ్రెస్ దిట్టగా మారింది. బీసీ రిజర్వేషన్ల బిల్లుపై అబద్ధాలు కల్పించి ప్రచారం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాలయాపన చేయడం కాంగ్రెస్ తత్వం గా మారింది. అభివృద్ధి చేయడానికి బదులుగా కల్పిత కథలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తోందని, ఇక ప్రజలు కాంగ్రెస్ నాటకాలపై నమ్మకం ఉంచే పరిస్థితిలో లేరు" అని ఆయన విమర్శించారు.

## రెండు కోట్ల 80 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణం

- కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన కాంగ్రెస్ శ్రేణులు



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 12, ప్రజా జ్యోతి :** రఘునాథపాలెం గుండెపూడి రోడ్డు నిర్మాణం కోసం నిరీక్షించిన రఘునాథపాలెం ప్రజల కలను పాలే రు శాసనసభ్యులు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మం త్రి పొం గులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారం చేశారని మండల కాంగ్రెస్ నాయకు లు ఓరా వెంకటేశ్వర్లు అన్నారు. తిరుమలాయపాలెం మండలం రఘునాథపాలెం గ్రా మం నుంచి మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండేపూడి రోడ్డు నిర్మా ణం కోసం గత పాలకులకు ఎన్నిసార్లు విన్నవించిన ఏ ఒక్కరు పట్టించుకోలేదని తమ ఆవేదనను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి వచ్చినప్పుడు స్థానిక జిల్లా నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి కి విన్నవించగా ఆయన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఆయన మాట ఇచ్చిన ప్రకారం ప్రభుత్వం ఏర్పడి మంత్రి కాగానే మా కల ను సహకారం చేశారని సుమారు రెండు కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణానికి రెండు కోట్ల 80 లక్షల రూపాయలను ప్రభుత్వం నుంచి శాంక్షన్ చేయించి ఇటీవల శంకుస్థాపన చేయగా శుక్రవారం పనులు ప్రారంభించామని ఆయన అన్నారు. సుమారు 80 సంవత్సరాల క్రితం నుంచి ఉన్న రహదారికి పూర్వ వైభవం తీసుకొచ్చిన మంత్రి పొంగులేటి కి రుణపడి ఉంటామని ఆయన అన్నారు. ఆత్మ కమిటీ డైరెక్టర్ మండల ఓరా వెంకటేశ్వర్లు, గండు చంద్రయ్య, నిమ్మల వెంకన్న, కనుగంటి వెంక న్న, జనక ఉపేందర్, గ్రామ పెద్దలు రామడుగు సురేష్‌రావు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి లో వేగంగా సెంట్రల్ లైటింగ్ పనులు

- మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో పనులు పార్రంభం..



**నేలకొండపల్లి. సెప్టెంబర్. 12( ప్రజా జ్యోతి ) :** నేలకొండపల్లి పట్టణ ప్రజల కల నెరవేరింది. గత కొంతకాలంగా సెంట్రల్ లైటింగ్ కోసం ఎదురు చూస్తున్న వారి కళ్ళలో రెవిన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ఆనందం నింపారు. ఇటీవల కూసుమంచి లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవింద రావు మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలిసి ఆయన దృష్టికి సెంట్రల్ లైటింగ్ విషయం తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి వర్యులు వెంటనే పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు పనులు ప్రారంభించారు. సెంట్రల్ లైటింగ్ పనులను మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు పరిశీలించారు. అతి కొద్ది రోజులలోనే సెంట్రల్ లైటింగ్ తో నేలకొండపల్లి పట్టణం వెలుగులు విరజిమ్మనుంది.

# యూరియా పంపిణీ కేంద్రాలను సందర్శించిన మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్,మండల ఎస్సై పొదిలి వెంకన్న

- రైతుల అవసరం మేరకు యూరియా వాడాలి



**బోనకల్,సెప్టెంబర్ 12,(ప్రజాజ్యోతి) :** మండలంలో యూరియా కొరతలేదని రైతులకు సరిపడే విధంగా యూరియా నిల్వలున్నాయని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మండల వ్యవసాయ శాఖ అధికారి పసునూరి వినయ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోనీ పెద్దబీరవల్లి సహకార సంఘం గోదాములో రైతులకు యూరియా పంపిణీ కేంద్రాన్ని, అక్కడున్న నిల్వలను స్థానిక ఎస్సై పొదిలి వెంకన్నతో కలసి పరిశీలించారు. రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిసాగు అధికంగా ఉండటంతో తనిఖీలు చేసి అదనంగా యూరియా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా గల సహకార సంఘాల ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణీ జరుగుతున్నట్లు తెలిపారు, ఆదివారం నుంచి అదనంగా జానకిపురం, సీతానగరం కలిపి యూరియా అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు, రైతులు అవసరం మేరకే పోయాను వాడాలన్నారు, నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ విస్తరణ అధికారి గోగుల హరి కృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

- అక్రమ కేసు ఉపసంహరించుకోకపోతే ఆందోళనలకు పిలుపునిస్తాం.
- టీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్) ఆధ్వర్యంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు కు వినతి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం లోని పిఏసీఎస్ కేంద్రం వద్ద యూరియా కొరతతో రైతులు పడే కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు వీడియో కవరేజ్ లో ఉన్న టీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్) జాతీయ కౌన్సిల్ సభ్యులు ఉమ్మడి ఖమ్మం జిల్లాల "టి న్యూస్ ఛానెల్" ప్రతినిధి వెన్నబోయిన సాంబశివరావుపై అదేవిధంగా వీడియో జర్నలిస్టు,4జి కిట్ టెక్నీషియన్ లపై కొనిజర్ల మండల పోలీసులు పెట్టిన అక్రమ కేసులను పున పరిశీలించి తక్షణమే ఉపసంహరిం చుకోవాలని విజ్ఞప్తి చేస్తూ శుక్రవారం టీయూ డబ్ల్యూయుజె (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిల ఆధ్వర్యంలో జర్నలిస్టుల బృందం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ జర్నలిస్టులపై న అకారణంగా పెట్టిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని అడిషనల్ డిసిపిని కోరారు. లేదంటే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా ఆందోళనల కు పిలుపునిచ్చేందుకు కార్యాచరణ చేస్తామని అన్నారు. ప్రభుత్వానికి,ప్రజలకు వారధిగా నిలిచే జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టడాన్ని ఆయన ఖండించారు. కేసులు పెట్టి జర్నలిస్టుల స్వేచ్ఛను హరించడమేనని తెలిపారు. వినతిపత్రం అందజేసిన జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి ,శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరమణ ఉదయ్, హరీష్ వనం నాగయ్య చక్రవర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి గుద్దేటి రమేష్ కార్యదర్శి ,రాంబాబు , జిల్లా నాయకులు ఆతోటి శ్రీనివాస్ కోటేశ్వరరావు,తిరుపతి శ్రీనివాసు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# 17న ఖమ్మానికి సీపీఐఎంజాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబి

- విలేకరుల సమావేశంలో సీపీఐఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జాతి :** స్థానిక ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో 17వ తేదీన నిర్వహించే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సభకు సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ హాజరవుతున్నట్లు ఆ పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను బీజేపీ వక్రీకరిస్తోందన్నారు. ముస్లిం – హిందూ పోరాటంగా చిత్రీకరిస్తోందని చెప్పారు. స్థానిక సుందరయ్య భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేశ్, వై.విక్రమ్ తో కలిసి నున్నా మాట్లాడారు. ఈ సభకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బేబితో పాటు కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, ఇతర నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. సభకు అన్ని గ్రామాల నుంచి పార్టీ కార్యకర్తలు,రెడ్ షర్ట్ వాలంటీర్లు హాజరవుతారన్నారు. చిట్యాల ఐలమ్మ వర్ధంతి రోజున ప్రారంభమైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు నైజాం ప్రభుత్వం కూలిపోయి భారతదేశంలో విలీనమైన 17వ తేదీతో ముగుస్తాయన్నారు. ఆ రోజున నిర్వహించే ముగింపు సభకు ఎంఏ బేబీ హాజరవుతున్నట్లు తెలిపారు. సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగి సుమారు 77 సంవత్సరాలైందన్నారు. ఎప్పుడూ లేని విధంగా బీజేపీ దీనిపై సభలు నిర్వహిస్తుందని తెలిపారు. బీజేపీ ఈ పోరాట చరిత్రను వక్రీకరిస్తోందని, హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తూ రజాకర్ల ఫైల్స్ వంటి చిత్రాలను రూపొందించి తప్పుడు సంకేతాలు ఇస్తోందన్నారు. దీనిని సీపీఐఎం,వామపక్షాలు ఖండిస్తున్నాయన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జమీందారి, జాగీర్దారి, దేశ్ ముఖ్ ల దుర్మార్గాలకు వ్యతిరేకంగా దున్నేవాడికే భూమి, వెట్టిచాకిరీ రద్దు చేయాలని, పన్నులు వేసి ప్రజలను పీడిరచే విధానం పోయి ప్రజాస్వామ్యం కావాలని కోరుతూ కమ్యూనిస్టుల నాయకత్వంలో 'ఆంధ్రమహాసభ' ఆవిర్భవించిందన్నారు. తెలంగాణ ప్రాంతంలో రావి నారాయణరెడ్డి,బద్దం ఎల్లారెడ్డి, ముగ్దుం మొహినొద్దీన్, భీమిరెడ్డి నర్సింహా రెడ్డి, ఓంకార్, అరుట్ల కమలాదేవి, మల్లు స్వరాజ్యం, ఖమ్మం జిల్లాలో చిర్రావూరి లక్ష్మీనర్స య్య, మంచికంటి రాంకిషన్ రావు, బోడేపూడి వెంకటేశ్వరరావు, వట్టికొండ నాగేశ్వరరావు అనేక మంది యోధులు ఈ పోరాటం లో పాల్గన్నారని తెలిపారు. ఫలితంగా పది లక్షల ఎకరాల భూములు పేదలకు పంచారని, నాలుగువేల గ్రామాల్లో వెట్టిచాకిరీ రద్దయిందని తెలిపారు. జమీందారు, జాగీర్దార్లు,దేశ్ ముఖ్ లను తరిమి ప్రజాపాలన వచ్చిందన్నారు. ఈ పోరాట ఫలితంగానే భారతదేశంలో తెలంగాణ ప్రాంతం విలీనమైందని తెలిపారు. కొందరు దీనిని వక్రీకరించి పటేల్ సైన్యాలు రావటంతోనే నైజాం ప్రభువును లంగదీసుకున్నట్టుగా చిత్రీకరిస్తున్నారని తెలిపారు. దీనికి ఏడాదిముందు నెహ్రూ ప్రభుత్వం నిజాం ప్రభువుతో పరస్పర సహకార ఒప్పందం చేసుకుందన్నారు. ఇది జరిగిన ఆరునెలల తర్వాత కమ్యూనిస్టుల నాయకత్వంలో పోరాట ఫలితంగా నైజాం పాలన అంతిమ దశకు చేరుకుందన్నారు. ఈక్రమంలో 1948 సెప్టెంబర్ 13న పటేల్ సైన్యాలు వస్తే 17న నైజాం రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేసినట్లుగా ప్రకటన చేశారన్నారు. నైజాం ప్రభువును రాజప్రముఖ్ గవర్నర్ గా ప్రకటించి, రజాకార్లు చేసిన అనేక అకృత్యాలపై ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ప్రజలు సాధించుకున్న పోరాటానికి చట్టబద్ధత కావాలని 1951 వరకు పోరాటం కొసాగిందన్నారు. ఈ పోరాటంలో 4వేల మంది కమ్యూనిస్టులు, ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్నారు. 50వేల మంది ప్రజలు చిత్రహింసలకు గురయ్యారన్నారు. లక్షల మంది జైళ్ల పాలయ్యారని, అనేక హత్యలు, అత్యాచారాలు, సామూహిక హత్యాకాండలు జరిగాయని వివరించారు. ఈ పోరాటంలో ఏ ఒక్కచోట బీజేపీ ప్రమేయం లేదన్నారు. హిందూ ముస్లిం కాదు.. వర్గపోరాటంఫ్యూడలిజం, రాచరిక వ్యవస్థ, భూస్వామ్య దోపిడీపై తిరుగుబాటు చేసిన వర్గపోరాటం ఇదన్నారు. ఈ పోరాటంలో హిందువులే కాదు ముస్లింలు సైతం పాల్గన్నారని ముగ్దుంమొహినొద్దీన్, షోయబుల్లాఖాన్, బందగీ వంటి అనేక మంది ముస్లింలు ఈ పోరాటంలో అసువులు బాసారని తెలిపారు. అటువంటి చారిత్రక పోరాటానికి బీజేపీ మతం రంగు పులమడం అత్యంత దుర్మార్గమన్నారు. నిజాం పాలనలోనూ హిందూముస్లింలు కలిసిమెలిసి ఉన్నారని తెలిపారు. భారతదేశాన్ని లౌకికరాజ్యంగా ప్రకటించుకున్నామని, బీజేపీ చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టేందుకే ఈ సభ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దేశంలో భూసంస్కరణలు, కౌలదారీ వంటి అనేక చట్టాలు వచ్చాయంటే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమే కారణమన్నారు. దీని ఫలితంగానే నెహ్రూ ప్రభుత్వం భూసంస్కరణలు అమలు చేసిందన్నారు. అంతటి మహత్తర పోరాటాన్ని బీజేపీ, బీఆర్ ఎస్, కాంగ్రెస్ లు తమకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నాలు చేస్తుండటాన్ని ఖండిరచారు. 17న నిర్వహించే సభ ద్వారా ఈ విషయాలన్నింటినీ మరోసారి ప్రజలముందుంచుతామని తెలిపారు.

